

నారాయణపేటలో మాలలాంభికాదేవి ఆలయంలో శాకాంబరీదేవిగా..



ఊట్కూరులో..

నారాయణపేట రూరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఆయా మండపాల్లో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాలకు పూజలు కొనసాగుతున్నాయి. శనివారం ఏడోరోజు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.



మక్తల్‌లో దాండియా నృత్యాలు చేస్తున్న మహిళలు



మద్దూరు ఆలయంలో లలితా త్రిపుర సుందరిగా..

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

భక్తులకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా కోటకొండలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో పూజలు కొనసాగాయి. అనంతరం శ్రీ ఫ్రెండ్స్, ఎంపీఎస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బక్తులకు అన్నదానం చేశారు.

మక్తల్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులు అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మరికల్: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనిమిచ్చారు. అలాగే వివిధ గ్రామాల్లో వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఊట్కూరు: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్దజట్రం, పులిమామిడి, తదితర గ్రామాల్లో భవాని మాతకు భక్తకులు ప్రత్యేక పూజలు చేశారు.

మద్దూరు: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీ మాతగా సరస్వతీదేవి దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

నర్వ: దసరానవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో మండపాలలో అమ్మవారు అన్నపూర్ణదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.



నారాయణపేటలో ఆలయంలో అన్నదానం

క్లుప్తంగా

కూలీలను అడ్డుకున్న రైతులు

నారాయణపేట రూరల్: పత్తిచేనులో పనిచేయడానికి ఇతర గ్రామాలకు వెళ్తున్న కూలీలను సొంత గ్రామస్తులు అడ్డుకున్నారు. శనివారం మండలంలోని సింగారంకు చెందిన పలువురు కూలీలు ట్రాక్టర్లు, ఆటోల ద్వారా ఇతర గ్రామాల్లో పత్తి చేనులో పనికి వెళ్లడానికి బయలుదేరారు. గ్రామ శివారులో పలువురు రైతులు వారిని అడ్డగించి సొంత గ్రామంలోని పొలాల్లో పనులు ఉండగా ఇతరచోట్లకు ఎందుకు వెళ్తున్నారని వాగ్వివాదానికి దిగారు. ఇతర గ్రామాల్లో ఇచ్చిన విధంగా కూలీలు ఎక్కువ ఇస్తే ఇక్కడే పని చేస్తామని, రేట్ల విషయంలో గిట్టుబాటు కావడంలేదని కూలీలు వాపోయారు.

అక్రమ తవ్వకాలను అడ్డుకోండి

ధన్వాడ: మండలంలోని కిష్టాపూర్‌లో దళితులకు ఇచ్చిన మూడు ఎకరాల భూమిలో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని టీఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఎలుక బాలరాజు అన్నారు. మండలంలోని వివిధ నర్సరీలకు, రియల్ వెంచర్స్‌కు తరలిస్తున్నరన్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందిచామని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



నారాయణపేటలో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు



సాయి విజయ్‌కాలనీలో బతుకమ్మతో మహిళలు

నారాయణపేట: మహిళ, శిశు వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనాథశ్రమంలోని విద్యార్థులు శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను పేర్చి వద్ద ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: పట్టణంలోని వీధులన్ని బతుకమ్మ పాటలతో హోరెత్తిపోయాయి. ఏడవ రోజు మహిళలు వివిధరకాల పూలతో బతు కమ్మ ను తయారు చేశారు. కోలాటాలు, దాండియా ఆటలతో బతుకమ్మ పాటలకు బొడ్డెమ్మలు వేస్తూ అలరించారు. అనంతరం కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.

మరికల్: మండల కేంద్రంలోని కుర్వగేరిలో శనివారం మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన పువ్వులు, తంగెడుతో చక్కగా పేర్చి బతుకమ్మను తయారుచేసి ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మహిళ సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని పెగడబండలో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గ్రామస్తులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



మరికల్‌లో బతుకమ్మతో మహిళలు, చిన్నారులు

స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తా

మక్తల్: అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆవుల కుర్వ నరేందర్ అన్నారు. శనివారం మండలంలోని జక్లేర్, నర్వ, యాంకే, ఉందెకోడ్ గ్రామాల్లో పర్యటించి మక్తల్‌లో నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇతర రాజకీయ నాయకుల పార్టీలు తమకు ఎవరు టికెట్ ఇవ్వరని ఓట్లతో తమ సత్తా ఏమిటో చూయించాలన్నారు. గ్రామాల్లో బీసీ, ఎస్సీ, మైనార్టీలకు అన్నివర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తనవంతుగా ప్రయత్నిస్తానని చెప్పారు. పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వకుండా.. అగ్రకులాలకు చెందినవారు రాజ్యాలు ఏలుతున్నారని, ఈసారి తమకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. నర్వ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటన్న, జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షుడు నాగరాజు, కుర్వ శివ, లింగం, రాములు పాల్గొన్నారు.

జోషి హారతికి నాట్యబ్రహ్మ అవార్డు

మలేషియాలో యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చరర్ ఆర్గనైజేషన్ సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మక్తల్‌కు చెందిన జ్యోషి హారతి అక్కడ జరిగిన కార్యక్రమంలో భరత నాట్యంలో నృత్యాలు ఆకట్టుకోవడంతో మలేషియా ఎంపీ గణపతిరావు చేతులమీదుగా నాట్యబ్రహ్మ అవార్డును జ్యోషి హారతి అందుకున్నారు. హారతికి అవార్డు రావడం పట్ల పలువురు అభినందించారు.

బహుమతులు గెలుచుకోండి

మాగనూర్: దసరా పండగ సదర్భంగా ప్రయాణికులకు 11లక్షల బంపర్ ఆఫర్ బహుమతులు ఉన్నాయని ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మిసుధా ఒక ప్రకటనలో తెలిపా రు. ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 18నుంచి 30వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చని తెలిపారు. మీరు ప్రయాణించిన టికెట్ వెనుకాల మీ పేరు, ఫోన్‌నెంబర్ రాసి బస్‌స్టేషన్ నందు లక్కీ డ్రా బాక్స్‌లో వేయడమే అన్నారు. లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి బంపర్ బహుమతులు పొందొచ్చని తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక..

మద్దూరు: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కొత్తపల్లి మండలంలోని నందిగామ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, గోకుల్‌నగర్ సర్పంచ్ షేక్‌మీరాన్, దుప్పట్‌గట్ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, వాల్యనాయక్ తాండ సర్పంచ్ శ్రీనునాయక్, గోర్లోనిబాయి సర్పంచ్ కృష్ణయ్య, అడ్వకేట్ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అలాగే కొడంగల్‌లో తిరుపతిరెడ్డి సమక్షంలో మండలంలోని గాజులకుంట, దామ్లతాండా, పోర్లకుంటతాండా, పల్లెగడ్డతాండాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరినట్లు పార్టీ అధ్యక్షుడు నర్సింహ తెలిపారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

మరికల్: మండల కేంద్రంలో సూరిటి అనురాధ జ్ఞాపకర్థంగా శనివారం రాత్రి పడ్‌లైట్ క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ గోవర్ధన్ ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ టోర్నమెంట్‌కు 28 టీంలు పాల్గొననున్నట్లు నిర్వాహకులు హరీష్ తెలిపారు. కార్యక్రమంలో రాజేష్, హన్మిరెడ్డి, తిరుపతయ్య, రాములు, గోపాల్, రవికిరణ్, శ్రీకాంత్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో పొందుపర్చాలి

ఊట్కూర్: దివ్యాంగుల సమస్యలను రాజకీయపార్టీలు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో పొందుపర్చాలని జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ నాగేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బిజ్వార్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వీరి సమస్యలను ఏ రాజకీయ పార్టీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ఏర్పాటు చేసిన 2016 చట్టం పూర్తిగా అమలు పర్చాలని, విద్యలో 4శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, హెల్త్‌కార్డు, రూ. 10 లక్షలు, డబుల్ బెడ్రూం తదితర డిమాండ్లను అన్ని మెనిఫెస్టోలో పొందుపర్చాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపతయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



దామరగిద్ద: మండలంలోని పిడెంపల్లి గ్రామ సర్పంచ్ ఆవుల వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి వీరమ్మ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం బాధితకుటుంబానికి పరామర్శించారు. ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ నర్సప్ప, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, ఈదప్ప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆశన్న, బసిరెడ్డి, సుబాష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నారాయణపేట: కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్నికల్లో ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోమారు రంగంలోకి దిగిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. స్థానిక ఆరో వార్డులో బీసీ కాలనీ, బాపునగర్ కాలనీలో ప్రచారాన్ని చేపట్టిన ఎమ్మెల్యే సతిమిణి స్వాతి రెడ్డి ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని రాకొండ, మరికల్, అప్పంపల్లి, ఇబ్రహీంపట్నం, మాధావరం, వెంకటాపూర్, ఎలిగండ్ల, పస్పుల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ అభ్యర్థి ఎస్. రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రెడ్డి, నరహరి, తిరుపతయ్య, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, రాజేష్, రాజులయ్య పాల్గొన్నారు.



ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే సతీమణి

ధన్వాడ: బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వాహీద్ ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని గున్మక్లలో కడుపరాయుడు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. జెడ్పీటీసీ విమల, ఎంపీటీసీ సుధీర్ కుమార్, శ్రీనివాస్, సునిల్‌కుమార్, గండి బాల్‌రాజు, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

30న మందకృష్ణ రాక

మక్తల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 30 మక్తల్ వస్తున్నారని నాయకుడు వెంకటయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మక్తల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న మక్తల్‌కు వస్తారని, నియోజకవర్గానికి చెందిన మాదిగలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మంద నర్సింహ, కర్రెప్ప, కల్యాణ్, కృష్ణయ్య, భీమేష్, మణిగిరి, కృష్ణ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

సత్యపారాయణ తీర్థ ఆరాధన ఉత్సవం

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని గోకుల్‌నగర్‌లోని కృష్ణదేవాలయం వద్ద ఉన్న సత్యపారాయణతీర్థ ఆరాధన ఉత్సవాలను శనివారం పాలమూరు జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో నిర్వహించారు. సత్యపారాయణ తీర్థ విగ్రహానికి పంచామృతభిషేకం, విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి గురించి అనుగ్రహ సందేశం వేద బ్రహ్మణులు ఇచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బీమాచారి, అర్చక సంఘం ఉపాధ్యక్షుడు సుధీర్, శ్రీనివాసచారి, రాఘవేంద్రరావు, సంతోష్, అర్చకులు మోహన్‌చారి, వెంకట్రావు, సత్యం, రఘు, మద్వేష్, పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగించుకోవచ్చు

మద్దూరు: పోలింగ్ స్టేషన్‌కు రాని వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి దగ్గర నుంచే ఓటుహక్కును వినియోగించుకునే విధంగా బీఎల్ఓలు, పోలింగ్ అధికారులు కృషిచేయాలని తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు, మహిళా సమాఖ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. 80 ఏళ్ల పైబడిన వారు, దివ్యాంగులను గుర్తించి, ఇందుకు సంబంధించిన ఫారాన్ని నింపాలను వారికి సూచించారు. మండలంలోని పోలింగ్ స్టేషన్ల వారీగా వారి వివరాలను సేకరించి తమకు అందజేయాలని పేర్కొన్నారు. ఎంపీఓ విజయలక్ష్మి, ఆర్ఐ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

బీటీరోడ్డు పనులు ప్రారంభం

ధన్వాడ: మండలంలోని కిష్టాపూర్ నుంచి గోటూర్ వరకు బీటీరోడ్డు పనులు శనివారం ప్రారంభం కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పనులను ఈఈ నరేందర్, ఏఈ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు.